

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 8




# తేలిన మున్సిపల్ రిజర్వేషన్లు

## మిగిలిన మున్సిపల్ సమరం

- వికారాబాద్ చైర్‌పర్సన్ స్థానం ఎస్సీ(మహిళ)కు కేటాయింపు,తాండూరు చైర్మెన్ స్థానం బీసీ(జనరల్)కు కేటాయింపు
- కొడంగల్ చైర్మెన్ స్థానం (జన రల్)కు కేటాయింపు,పరిగి చైర్‌పర్సన్ స్థానం బీసీ(మహిళ)కు కేటాయింపు
- ఎల్లంపేట చైర్‌పర్సన్ స్థానం ఎస్టీ(మహిళ)కు కేటాయింపు,మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మెన్ స్థానం ఎస్సీ(జనరల్)కు కేటాయింపు
- అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానం జనరల్(మహిళ)కు కేటాయింపు
- నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావాహులు
- మున్సిపాలిటీల్లో మొదలైన ఆశావాహుల సందడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 17):** ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల సమరనికి మరో అడుగుపడింది. మున్సిపాలిటీ ల్లోని చైర్మెన్ స్థానాలకు, వార్డులకు శనివారం అధికారులు రిజర్వేషన్లు కేటాయించారు. మున్సిపల్ చైర్మెన్ స్థానాల రిజర్వేషన్లను హైదరాబాద్‌లోని సిడిఎంఎ కార్యాలయంలో సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవి కేటాయించారు.అదే విధంగా మున్సిపాలిటీల్లోని వార్డుల రిజర్వేషలను వికారాబాద్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కలెక్టర్లు కేటాయించారు.మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో ఆశావాహులు నోటిపికేషన్ ఎప్పుడు వస్తుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ను అధికారులు సోమవారం లేదా మంగళవారం విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.వికారాబాద్ జిల్లాలో 4 మున్సిపాలిటీలు,100 వార్డులు ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో కొడంగల్, వికారాబాద్, తాండూరు,పరిగి మున్సిపాలిటీలు ఉన్నాయి.4 మున్సిపాలిటీల చైర్‌పర్సన్ స్థానాల రిజర్వేషన్లు సిడిఎంఎ కార్యాలయం నుంచి వెలువడ్డాయి. వికారాబాద్ మున్సిపల్

మిగతా 2లో



## మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- లాటరీ విధానంలో మహిళా రిజర్వేషన్ల నిర్ణయం
- మేడ్చల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం

2లో

# ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు

- ఆరు చైర్మన్ స్థానాల్లో 4 జనరల్‌కు, ఎస్సీ జనరల్ ఒకటి, బీసీ మహిళా మరొకటి కేటాయింపు
- ఎస్టీలకు దక్కని చైర్మన్ రిజర్వ్ స్థానం
- 126 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు
- త్వరలోనే విడుదల కానున్న ఎన్నికల షెడ్యూల్

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 17):** మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. జిల్లాలోని ఆరు మున్సిపల్ చైర్మన్లు, 126 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు చేసింది. చేవెళ్ల, శంకర్‌పల్లి, ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ స్థానాలను జనరల్‌కు కేటాయించారు. మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని ఎస్సీ జనరల్‌కు కేటాయించగా, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీసీ మహిళకు

మిగతా 2లో

## క్రీడలతో శారీరక... మానసిక వికాసం..

7లో



సూర్య
www.suryaa.com

ఆదివారం
18 జనవరి 2026

# తేలిన మున్సిపల్ రిజర్వేషన్లు మిగిలిన మున్సిపల్ సమరం..

**మొదటిపేజీ తరువాయి...**

చైర్‌పర్సన్ స్థానాన్ని ఎస్సీ(మహిళ)కు కేటాయించగా,తాండూరు మున్సిపల్ చైర్మెన్ స్థానాన్ని బీసీ(జనరల్)కు కేటాయించగా,కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ స్థానాన్ని జన రల్‌కు కేటాయించగా,పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని బీసీ(మహిళ)కు కేటాయించారు.అదే విధంగా మేడ్చల్ జిల్లాలో మూడు మున్సిపాలిటీలు,68 వార్డులు ఉన్నాయి.మేడ్చల్ జిల్లాలో ఎల్లంపేట, మూడుచింతలపల్లి,అలియాబాద్ మున్సిపాలిటీలు ఉన్నాయి.ఎల్లంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని ఎస్టీ(మహిళ)కు కేటాయించగా,మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మెన్ స్థానాన్ని ఎస్సీ(జనవరల్)కు కేటాయించగా,అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని జనరల్(మహిళ) కు కేటాయించారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, తాండూరు, ఎరిగి,కొడంగల్,మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా రిజర్వేషన్లు ఇవే...

**వికారాబాద్ జిల్లాలో.......**

వికారాబాద్ మున్సిపాలిటీలోని 34 వార్డుల్లో ఎస్టీ-2,ఎస్సీ-7, బీసీ-8,జనరల్ మహిళ-9, జనరల్-8లకు కేటాయించారు.తాండూరు మున్సి పాలిటీలోని 36 వార్డుల్లో ఎస్టీ-1, ఎస్సీ-2, బీసీ-15, జనరల్ మహిళ-10, జనరల్-8లకు కేటాయించారు.కొడంగల్ మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ఎస్టీ-1, ఎస్సీ-2,బీసీ-3,జనరల్ మహిళ-4,జనరల్-2లకు కేటాయించారు.పరిగి మున్సిపాలిటీల్లోని 18 వార్డుల్లో ఎస్టీ-1, ఎస్సీ-2, బీసీ-6,జనరల్ మహిళ-5, జనరల్-4లకు కేటాయించారు.

**మేడ్చల్ జిల్లాలో........**

ఎల్లంపేట మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో ఎస్టీ-5, ఎస్సీ-4, బీసీ-3,జనరల్ మహిళ-7,జనరల్-5 లకు కేటాయించారు. మూడుచింతలల్లి మున్సిపాలి టీలోని 24 వార్డుల్లో ఎస్టీ-1,ఎస్సీ-5, బీసీ-6,జనరల్ మహిళ-7, జనరల్-5లకు కేటాయించారు.అలియాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ఎస్టీ-1,ఎస్సీ-3, బీసీ-6,జనరల్ మహిళ-6,జనరల్-4లకు కేటాయించారు.

# ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు

**మొదటిపేజీ తరువాయి...**

కేటాయించారు. ఎస్టీ అభ్యర్థికి రిజర్వేషన్ కేటాయింపు జరగలేదు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో రిజర్వేషన్లు కేటాయించారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి లాటరీ తీశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులకు, చేవెళ్ల మున్సిపాలిటీలోని 9 వార్డులకు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిఓని 13 వార్డులకు, షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిఓని 7 వార్డులకు మహిళా కేటగిరికి కేటాయించారు. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీపీవో సురేషన్ మోహన్, మెప్మా పీడి వెంకట నారాయణ, ఆమనగల్లు, చేవెళ్ల, మొయినాబాద్, షాద్‌నగర్, శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్లు ఎస్. వెంకటేష్, ఎ.యోగేశ్, వి. సునీత, బి. సత్యనారాయణరెడ్డి, ఎం.శంకర్, ఎండికే మొయినొద్దీన్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఆగిరెడ్డి,ఇగారెడ్డి,సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, సీపీఎం నాయకులు పానుగంటి పర్వతాలు, బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్, నిట్టూ జగదీశ్వర్, వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు విజయ్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, కొండా మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో చైర్మన్ స్థానాలు రిజర్వేషన్లు**

| మున్సిపాలిటీ | చైర్మన్ రిజర్వ్ |
|---|---|
| ఆమనగల్లు | జనరల్ |
| చేవెళ్ల | జనరల్ |
| ఇబ్రహీంపట్నం | జనరల్ |
| మొయినాబాద్ | ఎస్సీ(జనరల్) |
| షాద్‌నగర్ | బీసీ(మహిళ) |
| శంకర్‌పల్లి | జనరల్ |

**చేవెళ్ల మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్లు ఇలా**

బీసి
ఎస్సీ (మహిళ)
బీసీ (మహిళ)
జనరల్ (మహిళ)
జనరల్
జనరల్ (మహిళ)
జనరల్ (మహిళ)
జనరల్
ఎస్సీ
బీసీ
జనరల్
జనరల్ (మహిళ)
బీసీ
ఎస్సీ
జనరల్(మహిళ)
జనరల్ (మహిళ)
ఎస్టీ
బీసీ (మహిళ)

---------------

**మొయినాబాద్ మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఇలా**

బీసి(మహిళ)
బీసీ (మహిళ)
ఎస్సీ (మహిళ)
ఎస్సీ (జనరల్)
జనరల్
ఎస్సీ (జనరల్)
జనరల్
బీసీ (జనరల్)
జనరల్
జనరల్ (మహిళ)
ఎస్సీ (జనరల్)
జనరల్
జనరల్(మహిళ)
ఎస్సీ (జనరల్)
జనరల్ (మహిళ)
ఎస్సీ (మహిళ)
జనరల్ (మహిళ)
జనరల్ (మహిళ)
బీసీ (జనరల్)
ఎస్సీ (మహిళ)
జనరల్ (మహిళ)
జనరల్
ఎస్టీ (జనరల్)
బీసీ (జనరల్)
జనరల్ (మహిళ)
జనరల్(మహిళ)

------------

**శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఇలా..**

ఎస్సీ (జనరల్)
జనరల్ (మహిళ)
బీసీ (మహిళ)
జనరల్ (మహిళ)
బీసీ (జనరల్)
ఎస్సీ (మహిళ)
ఎస్సీ (జనరల్)
జనరల్ (మహిళ)
ఎస్టీ (జనరల్)
జనరల్(మహిళ)
జనరల్(మహిళ)
జనరల్
బీసీ(జనరల్)
జనరల్
జనరల్

-----------

**షాద్‌నగర్ మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఇలా**

జనరల్
బీసీ (జనరల్)
బీసీ (జనరల్)
జనరల్
ఎస్సీ (మహిళ)
ఎస్టీ జనరల్
బీసీ (జనరల్)
బీసీ (జనరల్)
బీసీ (జనరల్)
బీసీ(మహిళ)
జనరల్
జనరల్
జనరల్
జనరల్
బీసీ(మహిళ)
బీసీ (మహిళ)
జనరల్
బీసీ (మహిళ)
జనరల్
జనరల్
జనరల్
జనరల్
జనరల్
బీసీ (జనరల్)
ఎస్సీ(జనరల్)
జనరల్
బీసీ(మహిళ)

-------------

**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇలా..**

జనరల్ (మహిళ)
బీసీ (జనరల్)
జనరల్
జనరల్
జనరల్ (మహిళ)
బీసీ (జనరల్ మహిళ)
జనరల్
ఎస్టీ (జనరల్)
జనరల్
జనరల్ (మహిళ)
ఎస్సీ(మహిళ)
ఎస్సీ(జనరల్)
బీసీ(జనరల్)
జనరల్(మహిళ)
బీసీ(జనరల్)
జనరల్(మహిళ)
జనరల్(మహిళ)
జనరల్(మహిళ)
జనరల్
ఎస్సీ(మహిళ)
ఎస్సీ(జనరల్)
ఎస్సీ(మహిళ)
బీసి(మహిళ)
ఎస్సీ(జనరల్)

---------

**ఆమనగల్లు మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఇలా..**

జనరల్(మహిళ)
ఎస్సీ(మహిళ)
జనరల్(మహిళ)
జనరల్
జనరల్
ఎస్టీ(జనరల్)
ఎస్టీ(జనరల్)
ఎస్సీ(జనరల్)
జనరల్
జనరల్(మహిళ)
ఎస్టీ(మహిళ)
బీసీ(జనరల్)
ఎస్టీ(మహిళ)
జనరల్
జనరల్(మహిళ)

## మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- లాటరీ విధానంలో మహిళా రిజర్వేషన్ల నిర్ణయం
- మేడ్చల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 17):** మేడ్చల్ జిల్లా పరిధిలో పురపాలిక ఎన్నికల ప్రక్రియలో కీలక దశ పూర్తయ్యింది. జిల్లాలోని ఎల్లంపేట, మూడు చింతలపల్లి, ఆలియాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డుల రిజర్వేషన్లను శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, రిజర్వేషన్ల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ విధానంలో ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 24 వార్డులు, ఆలియాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ రిజర్వేషన్లు ప్రణాళికా శాఖ ఆమోదించిన సోషియో ఎకనామిక్ ఎడ్యుకేషన్ ఎంప్లాయ్మెంట్ పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వే 2024 గణాంకాలను ప్రాతిపదికగా తీసుకుని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారులో ముందుగా ఎస్టీ, అనంతరం ఎస్సీ, తదుపరి బీసీ క్రమంలో వార్డులను కేటాయించారు. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయగా, ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లు ఆయా మున్సిపాలిటీల్లోని జనాభా ప్రాతిపదికన కేటాయించారు. జనాభా నిష్పత్తి ప్రకారం సీటు రాకపోయినా ఆయా వర్గాలకు కనీసం ఒక వార్డును తప్పనిసరిగా కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లో కలిపి మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేశారు. ఖరారైన చైర్‌పర్సన్ రిజర్వేషన్ల ప్రకారం ఎల్లంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ మహిళకు, ఆలియాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. ఈ నిర్ణయంతో మూడు మున్సిపాలిటీల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావుతో పాటు ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్, ఆలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, మూడు చింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ నెల 18న జరిగే కేబినెట్ సమావేశం అనంతరం 19 లేదా 20 తేదీల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. రిజర్వేషన్ల తుది జాబితా వెలువడడంతో జిల్లాలోని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. వార్డు రిజర్వేషన్లకు అనుగుణంగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటూ స్థానిక స్థాయిలో సమావేశాలు, చర్చలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలో రాజకీయ ఉత్కంఠ మరింత పెరుగుతోంది.

## దర్గా, ఆశుర్ ఖానా ఏర్పాటుతో స్మశాన వాటికలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలి

▸▸ లేని పక్షంలో మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం, మైనారిటీల సత్తా చూపిస్తాం

▸▸ మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 17): కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణలో తొలగించిన మహిబూబ్‌సుభానీ దర్గా, ఆశుర్ ఖానా (పీర్ల మసీద్) ఏర్పాటుతో స్మశాన వాటికలకు వెంటనే ప్రహరీ నిర్మాణం చేపట్టాలని మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంపై నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని ముస్లిం, మైనారిటీలు కలిసిన సందర్భంలో దర్గా యథాస్థానంలో ఏర్పాటుతో పాటు ఆశుర్ ఖానా, ప్రహరీ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా సీఎం ఆదేశాల మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం, మైనారిటీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు.

## ఈ నెల 18న సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 17): ఈ నెల 18న (ఆదివారం) ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించే సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పీర్ మహమ్మద్, నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో సభ పోస్టర్‌ను వారు విడుదల చేశారు. సీపీఐ పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముగింపు బహిరంగ సభను ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మంలో నిర్వహించనున్న సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు, సావిత్రమ్మ, శ్యామప్ప, మల్లప్ప, శంకర్‌నాయక్, శైలజ, కనకప్ప, పాండ్యనాయక్, ఆశమ్మ, హనుమంతు, నరహరి, బాబా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అకౌంటెంట్‌గా శ్రీనివాస్.....



చౌడాపూర్, మేజర్ న్యూస్( జనవరి 17): చౌడాపూర్ మండల పరిధిలోని భజ్జు నాయక్ తాండకి చెందిన శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సీనియర్ అకౌంటెంట్ గా సత్తా చాటాడు. శుక్రవారం రోజు నగరంలోని శిల్పకళ వేదికలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీనియర్ అకౌంటెంట్ గా నియామక పత్రం అందుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సత్తా చాటి సీనియర్ అకౌంటెంట్ గా తాండూర్ లో విధులు నిర్వహించడానికి నియామక పత్రం అందుకున్న సందర్భంగా గ్రామస్తులు,మండల నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస్ పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# ఎల్లంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ మహిళకు

### లాటరీ విధానంలో వార్డు రిజర్వేషన్లు ఖరారు : కమిషనర్ స్వామి నాయక్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 17): మేడ్చల్ జిల్లా పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శనివారం రోజు వార్డు రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అజ్మీర స్వామి నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో మహిళా రిజర్వేషన్లను లాటరీ విధానంలో నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ విభాగాల వారీగా రిజర్వేషన్లు ఖరారయ్యాయని కమిషనర్ వివరించారు.




ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, జనాభా ప్రాతిపదిక ప్రమాణాల మేరకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లో కలిపి మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు వెల్లడించారు. ఖరారైన చైర్‌పర్సన్ రిజర్వేషన్ల ప్రకారం ఎల్లంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ మహిళకు కేటాయించినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. రిజర్వేషన్ల తుది జాబితా వెలువడడంతో మున్సిపాలిటీలో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. ఇదిలా ఉండగా, సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎల్లంపేట మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులకు గాను 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 25,581 మంది ఓటర్లు నమోదు కాగా, అందులో మహిళా ఓటర్లు 11,296 మంది, పురుష ఓటర్లు 11,285 మంది ఉన్నారు. మిగిలిన ఓటర్లు ఇతర కేటగిరీలకు చెందినవారిగా అధికారులు తెలిపారు. వార్డు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో ఎల్లంపేట మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగిందని స్థానికంగా చర్చ సాగుతోంది.

# ఆలియాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు

### లాటరీ విధానంలో వార్డు రిజర్వేషన్లు ఖరారు : కమిషనర్ చంద్ర శేఖర్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 17): మేడ్చల్ జిల్లా పరిధిలోని ఆలియాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శనివారం వార్డు రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో మహిళా రిజర్వేషన్లను లాటరీ విధానంలో నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ విభాగాల వారీగా రిజర్వేషన్లు ఖరారయ్యాయని కమిషనర్ వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, జనాభా ప్రాతిపదిక ప్రమాణాలు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లో కలిపి మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కేటాయించినట్లు వెల్లడించారు. ఖరారైన చైర్‌పర్సన్ రిజర్వేషన్ల ప్రకారం ఆలియాబాద్ మున్సిపాలిటీ




చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు కేటాయించినట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. రిజర్వేషన్ల తుది జాబితా వెలువడడంతో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. వార్డుల వారీగా చూస్తే, ఎస్టీ విభాగంలో తుర్కపల్లి వార్డు నెం.1ను ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. ఎస్సీ విభాగంలో లాల్‌గడి మలక్‌పేట వార్డు నెం.14ను ఎస్సీ మహిళకు, ఆలియాబాద్ వార్డు నెం.7ను ఎస్సీ జనరల్‌కు, లాల్‌గడి మలక్‌పేట వార్డు నెం.6ను ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. బీసీ విభాగంలో ఆలియాబాద్ వార్డు నెం.19ను బీసీ జనరల్‌కు, తుర్కపల్లి వార్డు నెం.3ను బీసీ మహిళకు, వార్డు నెం.2ను బీసీ జనరల్‌కు, ఆలియాబాద్ వార్డు నెం.20ను బీసీ మహిళకు, వార్డు నెం.18ను బీసీ జనరల్‌కు, లాల్‌గడి మలక్‌పేట వార్డు నెం.15ను బీసీ మహిళకు కేటాయించారు. జనరల్ విభాగంలో మలక్‌పేట వార్డు నెం.5, ఆలియాబాద్ వార్డులు నెం.8, 9, తుర్కపల్లి వార్డు నెం.4, మజీద్‌పూర్ వార్డులు నెం.10, 11లను జనరల్ మహిళకు కేటాయించారు. యాడారం వార్డు నెం.12, మురహరిపల్లి వార్డు నెం.13లను జనరల్ జనరల్‌గా, లాల్‌గడి మలక్‌పేట వార్డు నెం.16ను జనరల్ మహిళకు, ఆలియాబాద్ వార్డు నెం.17ను జనరల్ జనరల్‌గా నిర్ణయించారు. ఇదిలా ఉండగా, సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 20,454 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 10,336 మంది, మహిళలు 10,115 మంది, ఇతరులు 3 మంది ఉన్నారు. వార్డు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో ఆలియాబాద్ మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగిందని స్థానికంగా చర్చ సాగుతోంది.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### సర్పంచ్ కర్ణం దత్తాత్రేయ రావు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 17): గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచ్ కర్ణం దత్తాత్రేయ రావు అన్నారు. శనివారం కొడంగల్ మండలంలోని చిన్ననందిగామ గ్రామంలో రూ.15 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని, నిరుపేద కుటుంబాలకు ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్‌లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అబ్బులప్ప, అశోక్, చంద్రప్ప, పకీరప్ప, అబ్బులప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.



**మహిళా సంఘాల ఆధ్వర్యంలో సన్మానం**

గ్రామ పంచాయతీ సర్పంచ్ కర్ణం దత్తాత్రేయరావు, పాలకవర్గ సభ్యులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్ణం దత్తాత్రేయరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామంలో గతంలో 21 మహిళా సంఘాలు ఉండగా ప్రస్తుతం 8 సంఘాలు ఉన్నాయని, మహిళలు మరిన్ని సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అన్నారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను



అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్‌లు మంజూర్ చేస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం ఏపీయం గోపాల్ మాట్లాడుతూ మహిళా సంఘాలు తీసుకున్న రుణాలతో చిన్న, చిన్న వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. మహిళలు ఆర్థికంగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శి లక్ష్మి, మహిళా సంఘం సభ్యులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి




– అడిషనల్ జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 17) ః విద్యార్థులు విజయం సాధించాలంటే లక్ష్యాన్ని ఎంచుకోవాలని అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శనివారం కేజీఆర్ గార్డెన్‌లో శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు, చేవెళ్ల డిటెక్టివ్ సీఐ ఉపేందర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు మాట్లాడుతూ.... విద్యతోని ఏదైనా సాధించగలుగుతామని, నేటి తరంలో చదువు లేనిది ఏమి చేయలేము చదువుని ప్రేమతో చదవాలన్నారు. ప్రతి విద్యార్థి సమాజంలో ప్రతి దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిర్లక్ష్యం, చెడు వ్యాసనాలు, బద్ధకం మొదలైనవి విద్యార్థి జీవితాన్ని దెబ్బతీస్తాయన్నారు. చేవెళ్ల డిటెక్టివ్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ....విద్యార్థులందరూ అన్ని రంగాల్లో ముండాలన్నారు. తరగతి గదిలో పక్క విద్యార్థితో పోల్చుకుని చదివితే మంచి మార్గాన్ని పెంచుకోగలుగుతారన్నారు. చైతన్య విద్యార్థులు చైతన్యం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమానికి ఎస్సైలు డి.శిరీష, బి.శిరీష, ప్రిన్సిపల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, శ్రీరామరఘుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# పాడి పశువులకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలి

- పశుసంవర్ధకశాఖ వైద్యులు డాక్టర్ షాహిన్‌షేక్
- తుర్కగూడలో పాడిపశువుల వైద్యశిభిరం

కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 17): రైతులు తమ పాడిపశువులకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశుసంవర్ధకశాఖ వైద్యులు డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ సంధ్యారాణిలు సూచించారు.శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని బేగంపేట్ గ్రామ పంచాయతీ తుర్కగూడలో పాడిపశువుల ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గర్భకోశ నిరోధక చికత్సలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... రైతులు ఆర్థికంగా ఎదగాలంటే పాడిపశువుల పెంపకంపై శ్రద్ధ వహించాలన్నారు. జీవాలలో వ్యాధినిరోధక టీకాలు సకాలంలో వేయించి వ్యాధుల భారి నుండి కాపాడుకోవాలని తెలిపారు. ఇట్టి శిభిరంలో 52 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు.24 పశువులకు చూడి పరీక్షలు, 20 గర్భకోశవ్యాధి నివారణ చికత్సలు, 15 సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాడి రైతులు, పశువైద్య సిబ్బంది నాగు నాయక్, ఏ.రమేష్,శివ, గోపాలమిత్ర రమేష్, సూపర్‌వైజర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి కృషి : బక్కని లక్ష్మమ్మ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 17): గ్రామఅభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అన్నారు. శనివారం మండలంలోని కల్వకోల్ అనుబంధ గ్రామమైన కె. కె బస్తీలో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. సిసి రోడ్డు వేయడానికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, మాజీ సర్పంచ్ థామస్‌రెడ్డి, బక్కని రవి , వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, ఎర్ర భాను ప్రసాద్, బొజ్జం మల్లేష్ యాదవ్, బొజ్జం శ్రీనివాస్,గుడెపు కుమార్, బొజ్జం శివకుమార్ , కొండని శేఖర్, ఆరడి వెంకటేష్ యాదవ్,గాదె శౌరెడ్డి,పల్లెర్ల ఆరోగ్య రెడ్డి,గాదె లూర్దు రెడ్డి,పల్లెర్ల రాజప రెడ్డి,తుమ్మ ప్రశాంత్ రెడ్డి,తుమ్మఇన్న రెడ్డి,గాదె వినోద్ రెడ్డి,గాదె బాల్ రెడ్డి,పల్లెర్ల చిన్నపు రెడ్డి బక్కని అశోక్, జగన్, కృష్ణ, శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు19వరకు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 17 ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 అండర్ 14 జూనియర్, సీనియర్ కేటగిరీలలో నిర్వహించనున్న కబడ్డీ, వాలీబాల్, కోకో పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 19 తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17 నుండి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. ఉత్సాహవంతులైన యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.మండలంలోని 13 గ్రామ పంచాయతిలలోని యువతి, యువకులు ఈనెల19వరకు దరఖాస్తు చేసుకోవాలని 22 తేదీ లోపు గ్రామ స్థాయి లో కమిటీ లు ఏర్పాటుచేసి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.23 నుండి 31 మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వాలీబాల్ కోసం 7 మంది జట్టు, కబడ్డీ కోసం–8 మంది జట్టు, కోకో కోసం – 10 మంది జట్టుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు చెప్పారు ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు వినియోగించుకునేలా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు,కార్యదర్శులు యువతను చైతన్యం చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని ఆమెకోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు, ఎంపీ ఓ లక్ష్మణ్, సాల్మన్ రాజ్, అనురాధ, అప రంజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మునిసిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 17) ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం ఆమనగల్లు మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్ స్థానాలకు రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేశారు. మున్సిపల్ చైర్మన్ జర్నల్ కు కేటాయించగా, 15 వార్డులకు గాను (జర్నల్ కు 8) (ఎస్సీ 2) (బిసి1) (ఎస్టిలకు 4) స్థానాలను కేటాయించారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు ఇలా.. 1వార్డు (జనరల్– మహిళ). 2 వార్డ్ (ఎస్సీ–మహిళా).3 వార్డ్ (జర్నల్– మహిళ).4 వార్డు (జనరల్).5 వార్డ్ (జర్నల్).6 వార్డు (ఎస్టీ– జర్నల్).7 వార్డు (ఎస్టి–జర్నల్). 8 వార్డ్ (ఎస్సీ– జర్నల్).9 వార్డ్ (జర్నల్) .10 వార్డ్ ( జర్నల్ –మహిళ).11 వార్డు )ఎస్టి– మహిళ).12 వార్డ్ (బీసీ –జర్నల్).13 వార్డ్ ( ఎస్టి–మహిళ).14 వార్డ్ (జర్నల్) .15 వార్డు (జనరల్– మహిళ) గా ఖరారైనట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 17) ః డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని కౌకుంట్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్లోళ్ల క్రిష్ణ అన్నారు. చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని నియమించారు. సంఘం అధ్యక్షులుగా నల్లోళ్ల క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా నారేగూడెం ఆంజనేయులు, కార్యదర్శిగా టప్ప ఆంజనేయులు, ఉపకార్యదర్శిగా నారేగూడెం కాషయ్య, కోశాధికారిగా తలారి మహేందర్, కల్చరర్ ప్రోగ్రాం టప్ప మహేందర్, ఎర్రోళ్ల యాదయ్య, స్పోర్ట్స్ గొప్పనోళ్ల గోవర్దన్(చింటూ), కో–ఆర్డినేటర్‌గా రాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు క్రిష్ణ మాట్లాడుతూ....అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలని, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవలన్నారు.

## మార్కండేయ నగర్ కాలనీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



గండిపేట్, మేజర్ న్యూస్: (జనవరి 17)మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులు పెద్దలు అందరు కలిసి గాలిపటాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంప్రదాయ పద్ధతిలో పండుగను ఆనందంగా జరుపుకున్నామన్నారు. సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు కాలనీవాసుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వీడేం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్ పాల్గొని పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కోట పవన్, మామిడి శెట్టి శ్రీనివాస్, ఉడుత సురేష్, గుత్తి మలేష్,చింటూ రెడ్డి, గంజి ధనంజయ్, బాత్కు విజయ్, మొగిలి రాజు,లలిప్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17): సంక్రాంతి పండు గను పురస్కరించుకొని సామాజిక సంఘుకర్త గణాటే రాజు చార్మినార్ ఎసిపి చంద్రశేఖర్ ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎసిపి చంద్రశేఖర్ తో ఆవిష్కరించారు.

# తాండూరు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎట్టకేలకు బీసీ జనరల్‌కు కేటాయింపు

- మున్సిపల్‌లోని 36 వార్డుల రిజర్వేషన్ లు ఖరారు
- మహిళలకు దక్కిన అధిక ప్రాధాన్యత
- రిజర్వేషన్‌ల ఖరారుతో తమతమకు అనుకూలమైన వార్డుల కోసం పలువురు ఆరాటం
- అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ పార్టీలకు చెందిన బడా నేతల శ్రీకారం




**తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 17):** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ చైర్మెన్ పీఠం ఎట్టకేలకు బీసీ జనరల్ కు కేటాయించారు. ముందుగ అందరూ ఊహించిన మేరకే బీసీ జనరల్ కు వరించింది.తాండూరు మున్సిపాలిటీ లో ఉన్న మొత్తం 36 వార్డులకు కూడా రిజర్వేషన్ లు ఖరారు చేస్తూ ఆయా వార్డులకు సంబంధించిన జాబితాను ప్రభుత్వం శనివారం నాడు విడుదల చేసింది.తాండూరు మున్సిపాల్టీ లో మొత్తం ఓటర్ల సంఖ్య 77 వేల 29 మంది ఓటర్లు ఉన్నారు.ఇందులో మహిళలు 39 వేల 525, పురుషులు 37 వేల 499 మంది కాగా ఇతరులు 5 మంది ఉన్నారు.ఈ ఓటర్ల సంఖ్యకు అనుగుణంగానే ఆయా వార్డులకు రిజర్వేషన్ లు ఖరారు చేశారు.మొత్తం 36 వార్డులకు గాను ఇందులో ఎస్టీ–1, ఎస్సీ–2, బీసీ(ఉమెన్)– 7, బీసీ – 8, జనరల్–8, జనరల్(ఉమెన్)–10 కేటాయించారు.

1వ వార్డు– జనరల్(ఉమెన్),
2వ వార్డు – ఎస్సీ( ఉమెన్),
3వ వార్డు – బీసీ(ఉమెన్),
4వ వార్డు– జనరల్(ఉమెన్),
5వ వార్డు– బీసీ (ఉమెన్),
6వ వార్డు – జనరల్,
7వ వార్డు – బీసీ (జనరల్),
8వ వార్డు – బీసీ(జనరల్),
9వ వార్డు – బీసీ (ఉమెన్),
10వ వార్డు – బీసీ(జనరల్),
11వ వార్డు – బీసీ(జనరల్),
12వ వార్డు – బీసీ(జనరల్),
13వ వార్డు – ఎస్టీ (జనరల్),
14వ వార్డు – జనరల్(ఉమెన్),
15వ వార్డు – జనరల్ ,
16వ వార్డు – జనరల్(ఉమెన్),
17వ వార్డు – బీసీ(ఉమెన్),
18వ వార్డు – జనరల్ ,
19వ వార్డు – ఎస్సీ(జనరల్),
20వ వార్డు – జనరల్(ఉమెన్),
21వ వార్డు – బీసీ(జనరల్),
22వ వార్డు – జనరల్,
23వ వార్డు – జనరల్,
24వ వార్డు – జనరల్,
25వ వార్డు – జనరల్(ఉమెన్),
26వ వార్డు – బీసీ(ఉమెన్),
27వ వార్డు – బీసీ(ఉమెన్),
28వ వార్డు – జనరల్ ,
29వ వార్డు – బీసీ(జనరల్),
30వ వార్డు – జనరల్(ఉమెన్),
31వ వార్డు – బీసీ(జనరల్),
32వ వార్డు – జనరల్(ఉమెన్),
33వ వార్డు – జనరల్ ,
34వ వార్డు – బీసీ(ఉమెన్),
35వ వార్డు – జనరల్(ఉమెన్),
36వ వార్డు – జనరల్(ఉమెన్) కు కేటాయించారు.

ఐతే వివిధ పార్టీలకు చెందిన కొందరు నేతలు ముందుగా ఊహించిన ప్రకారం తమతమ వార్డుల్లో రిజర్వేషన్ లు తారుమారు కావడంతో కంగుతిన్నారు.మున్సిపల్ లోని 13 వ వార్డు బీసీ లేక జనరల్ వస్తుందని అధికార కాంగ్రెస్ తోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నేతలు ఎంతో ఆశించినప్పటికీని ఆ వార్డు ఎస్టీ కి రిజర్వు కావడం తో నేతలు కంగుతిన్నారు.9 వ వార్డు బీసీ(జనరల్) అవుతుందని బీఆర్ఎస్ పార్టీ తరపున చైర్మెన్ రేస్ లో ఉన్న దీప నర్సింహులు ఎంతో ఆశించినప్పటికీని ఆ వార్డు బీసీ(ఉమెన్) కు ఖరారు అయింది.34వ వార్డు కూడా బీసీ(జనరల్) అవుతుందని ఆశించినప్పటికీని బీసీ(ఉమెన్) కు రిజర్వు కావడం జరిగింది.36వ వార్డు కూడా జనరల్(ఉమెన్) కు ఖరారు కావడంతో ఆ వార్డుల నుంచి పోటీ చేద్దాం అనుకున్న నేతలు కంగుతిన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వారం రోజుల నుంచి కౌన్సిలర్ గా ఆయా వార్డుల నుంచి నేనే పోటీలో ఉంటా అంటూ సోషల్ మీడియాలో అదరగొట్టిన పలువురు నేతలకు ఇప్పుడు వచ్చిన రిజర్వేషన్ ల ఖరారు తో కంగుతిన్నారు.ఏదేమైనప్పటికీని మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థి తోపాటు ఆయా వార్డులకు కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీలో పెట్టడానికి బలమైన ముఖ్యంగా ఆర్థిక బలం ఉన్నవారిని ఎంపిక చేయడానికి ఆయా పార్టీల బడా నేతలు శ్రీకారం చుట్టారు.చైర్మెన్ పీఠం కోసం అధికార పార్టీ లో ఎంతో మంది ఆశపడుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు ఆయన సోదరుడైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఎవరిని ఎంపిక చేస్తారో అని పలువురు ఎదురు చూస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ తరపునుంచి చైర్మెన్ పీఠం అభ్యర్థిగా సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సింహులు ను దాదాపుగా ఆ పార్టీ ఎంపిక చేసిందని చెప్పవచ్చు.ఇక బీజేపీ విషయానికి వస్తే అభ్యర్థి కోసం ఆ పార్టీ కూడా ముందుకు సాగుతుంది.ఏదేమైనా రెండు మూడు రోజుల్లో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎవరెవరు పోటీలో ఉంటారు అనేది తేలనుంది.

## జిల్లాలో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరిగింది

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్( జనవరి 17):** జిల్లాలో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జిల్లాలోని 4 మునిసిపాలిటీలో గల 100 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2011 జనాభా ప్రాతిపదికన ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల 12 వార్డులకు, పరిగి 18, తాండూర్ 36, వికారాబాద్ 34 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, మహిళ రిజర్వేషన్లను లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, బలరాం నాయక్, వెంకటయ్య, యాదగిరి, స్థానిక సంస్థల ఎన్నికల సూపరింటెండెంట్ లు ఆనందరావు, నందకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- సర్పంచ్ నరసింహ నాయక్,ఎస్సై రమేష్ కుమార్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జనవరి 17 ):** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక విల్లాసాన్ని కలిగిస్తాయని వాల్య నాయక్ తాండ సర్పంచ్ నరసింహ నాయక్ అన్నారు. శనివారం చౌడాపూర్ మండల పరిధిలోని వాల్య నాయక్ తండాలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన యువకులకు ఉమ్మడి మండలాల ఎస్సై రమేష్ కుమార్ చేతుల మీదగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతిఒక్కరూ గెలుపు, ఓటములను పట్టించుకోకుండా క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు.గ్రామ యువకులు క్రీడాకారులు మాట్లాడుతూ క్రీడలకు సహకరించిన దాతలకు,క్రికెట్ పోటీల నిర్వాహకులకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొర్ర్య హెమ్యా నాయక్ తాండ సర్పంచ్ లావడ్యా శ్రీనివాస్ నాయక్,అడవి వెంకటాపూర్ సర్పంచ్ రవి నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటయ్య గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపాలిటీ రిజర్వేషన్‌లు ఖరారు




**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 17):** మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్‌లను శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్ వెల్లడించారు. కొడంగల్‌లో 12 వార్డులు ఉండగా 1వ వార్డు బీసీ జనరల్, 2వ వార్డు జనరల్ (మహిళ), 3వ వార్డు జనరల్ మహిళ, 4వ వార్డు జనరల్, 5వ వార్డు ఎస్సీ మహిళ, 6వ వార్డు జనరల్, 7వ వార్డు ఎస్సీ జనరల్, 8వ వార్డు ఎస్టీ జనరల్, 9వ వార్డు బీసీ మహిళ, 10వ వార్డు బీసీ జనరల్, 11వ వార్డు జనరల్ మహిళ, 12వ వార్డు జనరల్ మహిళగా కేటాయించారు.

# బీసీ సంఘం ఉద్యమ ఫలితమే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

- మునుముందు బీసీల సత్తా చూపుతాం
- బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి



**తాండూరు,మేజర్ న్యూస్(జనవరి 17):** బీసీ సంఘం ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసిందని,బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం నాడు ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ల ఖరారు లో 42 శాతం బీసీ లకు కేటాయించడం అభినందనీయమని ఆయన అన్నారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీసీ లకు కేవలం 18 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఉన్నప్పటికిని బీసీ బిడ్డలు అధిక స్థానంలో గెలుపొందారు అని ఆయన అన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీ లు అధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయం అని ఆయన పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఎక్కడ లేని విధంగా తాండూరు మున్సిపల్ కు అత్యధికంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ కేటాయించారు అని ఆయన అన్నారు.కొడంగల్,వికారాబాద్,పరిగి మున్సిపల్ లో నామమాత్రంగా బీసీలకు 32 శాతం మాత్రమే కేటాయించగా,తాండూరులో మాత్రం బీసీ సంఘం పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్స్ సాధ్యమయ్యింది అని అన్నారు.బీసీ లు రాజకీయంగా మరింత బల పడుతూ రాజ్యాధికారం లో భాగస్వాములు అయ్యే రోజు దగ్గర పడుతుందని, అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని రాజ్ కుమార్ పేర్కొన్నారు.రానున్న రోజుల్లో బీసీల హక్కుల సాధన కోసం బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధంగా ఉంటామని రాజ్ కుమార్ వెల్లడించారు.

# డ్రైనేజీ ట్రాఫిక్ సమస్యలపై అధికారుల ఆకస్మిక పరిశీలన

## ఫెడరేషన్ ఫిర్యాదుకు స్పందించిన బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 17): బడంగ్‌పేట్ సర్కిల్ 59వ డివిజన్ జిల్లెలగూడలోని గాయత్రి నగర్ వాసులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. జిల్లెల గూడ డివిజన్ ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కాలనీలో ఎన్నో సమస్యల పై జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ డి సీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావుకి మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తితో వినతి పత్రాన్ని సమర్పించారు. గాయత్రి నగర్ రామాలయం టెంపుల్ వీధి 1, 3, 5 ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, గాయత్రి నగర్ చౌరస్తా నుంచి కృష్ణనా హాస్పిటల్ వరకు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఏర్పడిన షాపుల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో (6-1-2026)న ఫెడరేషన్ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించేందుకు శనివారం బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ త్రిలేశ్వర్ రావు , శానిటైజింగ్ డీఈఈ అభినయ్ కుమార్ , ఏఈ గంగాప్రసాద్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఫెడరేషన్ సెక్రటరీ వంటేరు నర్సింహా రెడ్డి సమస్యలను ప్రత్యక్షంగా అధికారులకు వివరించారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, రోడ్డుపైకి వచ్చిన అక్రమ షాపులను తొలగించి ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా చూడాలని డిప్యూటీ కమిషనర్ సంబంధిత శానిటైజింగ్ సిబ్బందిని ఆదేశించారు. సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించడంతో స్థానికులకు ఊరట లభించిందినీ పలువురు అనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జె. మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, సభ్యులు ఎన్. వీర రాజు, వి. విజయకుమార్, పి. సత్యనారాయణ, కే.ఎస్.ఎం. విష్ణు, కే. ప్రశాంత్ కుమార్, వి. శ్రీధర్ కుమార్, కే. రామకృష్ణ, కే. రంగయ్య చౌదరి, జి. శ్రీనివాసులు, బి. కార్తీక్ రెడ్డి, సిరాజుద్దిన్‌తో పాటు జీహెచ్ఎంసీ సిబ్బంది హాజరయ్యారు. ఫెడరేషన్ పిలుపు మేరకు ఉదయాన్నే వచ్చి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న డిప్యూటీ కమిషనర్ త్రిలేశ్వర్ రావు కి ఫెడరేషన్ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చూపిన స్పందన అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# బడంగ్‌పేట్‌లో స్వచ్ఛతకు ప్రత్యేక బాధ్యత కార్యక్రమం

- డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్
- స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని, ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలి





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 17): జీహెచ్ఎంసి హైదరాబాద్ జోనల్ శంషాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు బడంగ్‌పేట్ 16వ సర్కిల్‌లో పారిశుద్ధ్యంపై విస్తృత స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది, అధికారులు అన్ని డివిజన్లలో పర్యటిస్తూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. డీసీ స్వయంగా పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు, శానిటేషన్ సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. రోడ్లపై చెత్త వేయొద్దని, ప్రతి ఇంటి నుంచి తడిపొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటోలలో మాత్రమే వేయాలని కాలనీవాసులకు స్పష్టంగా సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన అనారోగ్యానికి కారణమవుతుందని హెచ్చరిస్తూ, పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.

'రిడ్యూస్‌రియూజ్‌రీసైకిల్'పై అవగాహన చెత్త తగ్గింపు, మళ్లీ వినియోగం, రీసైక్లింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు.

రంగోలీలతో ప్రతిజ్ఞలు.. పచ్చదనానికి నాంది, 57వ డివిజన్ నాదర్‌గుల్ జీవీపీ ప్రాంతంలో గవర్నమెంట్ స్కూల్ వద్ద రంగోలి కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. 58వ డివిజన్ అయోధ్య నగర్ పలు ప్రాంతాల్లో జీవీపీ వద్ద రంగోలీలు వేసి, ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టి సీనియర్ సిటిజెన్లు, స్థానికులతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 59, 60, 61, 62వ డివిజన్లలో రంగురంగుల ముగ్గులు వేయించి, తడిపొడి చెత్త వేరు చేసి వేయాలనే సంకల్పాన్ని ప్రజలతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం డీఈ అభినయ్ కుమార్, ఏఈ గంగాప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వి. యాదగిరి, సర్కిల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి తదితర శాఖల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని, ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై లక్ష్మయ్య



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పహాడీ షరీఫ్ ఎస్సై లక్ష్మయ్య ప్రజలకు సూచించారు. శనివారం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి శ్రీరామ కాలనీ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు. చదువుకున్న వాళ్లు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్నారని, అలాంటి మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్లైన్ మోసాలు, హనీ ట్రాప్, డిజిటల్ అరెస్టులు, లాటరీల పేరుతో, లోన్ యాప్, డెబిట్ కార్డ్ మోసాలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు తదితర నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీగా ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలు చూసి ఆకర్షితులై మోసపోవద్దని సూచించారు. బ్యాంక్ ఖాతాలకు స్ట్రాంగ్ పాస్ వర్డ్ లను సెట్ చేసుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ పోలీస్ సిబ్బంది, శ్రీరామ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్రెస్లింగ్ విజేతని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపులి కృష్ణ



గండిపేట్, మెజర్ న్యూస్: (జనవరి17)5వీర్ చంద్ర శేఖర్ ఆజాద్ వ్రెస్లింగ్ ఛాంపియన్షిప్ బోలు సింగ్ రజాక్ కేసరి టైటిల్ ను. ఏఎంసీ డైరెక్టర్ నార్సింగి ఖానాపూర్ వివేకానంద యూత్ అసోసియేషన్ వ్రెస్లింగ్ ఖలీఫా మాచర్ల రాజు కుమారుడు మాచర్ల రవికాంత్ దక్కించుకోవడంతో. ఆయనను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కృష్ణ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. మాచర్ల రవికాంత్ వ్రెస్లింగ్ లో విజయం సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అతని తండ్రి పడిన కష్టానికి దక్కిందన్నారు. రానున్న రోజుల్లో జాతీయ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వెల్లడించారు.

# సబితా రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన శంకర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17): మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి, యువ నాయకులు కార్తీక్ రెడ్డికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు. ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, యంజాల అర్జున్, పల్లపు భీమయ్య, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని, కార్తీక్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17): వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్ఎంసి జల్ పల్లి శ్రీరామ కాలనీలో నివాసముండే దాడి సౌజన్య, ఆమె భర్త దాడి అరుణ్ రెడ్డి(29) వృత్తి రీత్యా వ్యాపారం చేస్తుంటాడు. ఈనెల 15న వ్యాపారం నిమిత్తం బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ ఉండడంతో, భార్య సౌజన్య అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బ్రతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో సౌజన్య తన భర్త గురించి పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రావులపల్లిలో అనుమానస్పదంగా ఓ వ్యక్తి మృతి

★పథకం ప్రకారం చంపారు
కుటింబికుల ఆరోపన.
★కేసునమోదు ధర్యాప్తు చెస్తున్న యస్.ఐ

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి17):** అనుమాన స్పదంగా ఓ వ్యక్తి మృతి చెందగా కొందరు వ్యక్తులు చంపారంటూ కుటింబికులు ఆరోపిస్తున్న సంఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రావులపల్లి గ్రామంలో శనివారము జరిగింది. కుటింబికులు మర్పల్లి పోలీసులకు ఇచ్చిన ఫర్యాదు మెరకు వివరాలు ఇలాఉన్నాయి. మోమిన్‌పేట మండలం కాస్లాబాద్ గ్రామానికి చెందిన గొల్ల రమేశ్(43)అనే వ్యక్తి రావుపల్లి గ్రామానికి చెందిన గొల్ల అనుసూజను వివాహం చేసుకుని తన అత్తగారి గ్రామమైనా రావుపల్లిలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు శుక్రవారము రమేశ్‌తో పాటు మరి కొందరు ఆలూరి యాదయ్య,ఎన్కేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్,కొటమర్పల్లి దేవయ్యలు కలసి అమరెందర్‌రెడ్డి మామిడి తోటలో కరి సందర్భంగా దావత్ చేసుకుంటున్నామనీ శ్రీనివాస్ తెలపినట్లు మృతుని భార్య అనుసూజా తెలిపింది.సాయంత్రం నుండి తన భర్తకు ఎన్నిసార్లు ఫోన్ చేసినఫోన్ ఎత్త లేదనీ ఆమే తెలిపింది.రాత్రీ 03 గంటల వరకు ఫోన్‌చేసినా ఫోన్ ఎత్తలేదనీ మరుసటి రోజు అనగా శనివారముగొల్ల సంగమేశ్,గొల్ల ప్రభులు రమేశ్‌ను వెకుతుండగా కుడుగంటా దాటిన తర్వాత,రావులపల్లి గ్రామశివారులో ఓ వెప చెట్టు కింద ఓ కట్టపై రమేశ్ విగత జీవిగా పడి ఉన్నాడనీ అతను అప్పటికే మరణించి ఉన్నట్లు కుటింబికులు పేర్కోన్నారు.పైతెలపిన వ్యక్తులతో పాటు మరి కొందరు వ్యక్తులు కలసి తన భర్తను హత్య చేసి నారనీ మృతుని భార్యఅనుసూజా అనుమానం వ్యక్తం చేసింది. ఈమెరకు మర్పల్లి యస్.ఐ అబ్దుల్‌రహూఫ్ కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 13వ వార్డులో నీటి సమస్య తీర్చిన బీఆర్ఎస్ నాయకులు మీర్ తాహేర్ అలీ





**పరిగి, మేజర్ న్యూస్(జనవరి 17):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గల ఖాన్ కాలనీ, బీసీ కాలనీలో బోరు చెడిపోవడంతో కాలనీవాసులు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మిార్ తాహేర్ అలీ స్పందించి శనివారం స్వయంగా కాలనీలో పర్యటించి బోరు మరమ్మత్తు పనులను దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాలనీవాసులకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉండి, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డులో ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా ఇప్పటినుంచే ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి నిరంతరం తన వంతు ప్రయత్నం కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. బోరు మరమ్మత్తు పూర్తికావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో సాయిలు , శ్రీకాంత్, ఉస్మాన్ తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక...మానసీక వికాసం..

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- మహాత్మ జ్యోతిరావు పూలే-అంబేద్కర్ జాతీయ ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత డాక్టర్ యాస మల్లారెడ్డి, సర్పంచ్ ఎడ్ల శ్రీకాంత్
- యాస ప్రకాష్ రెడ్డి స్మారక క్రికెట్ ట్రోఫీ విజేత నవీన్ వారియర్స్

**బషీరాబాద్, మేజర్ న్యూస్ (జనవరి17):** క్రీడలతో శారీరక,మానసీక వికాసం చెందుతాయని దీంతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొనేందుకు లక్షాలను ఎంచుకుని విజయాలు సాధించేందుకు దోహదం చేస్తాయని మహాత్మ జ్యోతిరావు పూలే-అంబేద్కర్ జాతీయ ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత డాక్టర్ యాస మల్లారెడ్డి, సర్పంచ్ ఎడ్ల



శ్రీకాంత్ అన్నారు.బషీరాబాద్ మండలం నావాంద్గీ గ్రామంలో యాస ప్రకాష్ రెడ్డి స్మారక,నావాంద్గి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....క్రీడలు ఐక్యతకు, సమైక్యతకు ఎంతో తోడ్పడతాయని చెప్పారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. క్రీడలలో యువతకు ఎంతో భవిత అవకాశాలు ఉంటాయని తెలిపారు. దివంగత ఇండియన్ రైల్వే లోకో పైలట్ యాస ప్రకాష్ రెడ్డి స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.గ్రామ అభివృద్ధికి రాజకీయాల కతీతంగా కృషి చేస్తామని సర్పంచ్ శ్రీకాంత్ వెల్లడించారు. యాస ప్రకాష్ రెడ్డి పెద్ద మేధావిని ఆయన మార్గంలో నడవాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సర్పంచ్ శ్రీకాంత్ అన్నారు.

**రసవత్తరంగా ఫైనల్ ...**

ఫైనల్ పోటీ కోసం సర్పంచ్ శ్రీకాంత్ సతీష్ వారియర్స్,నవీన్ వారియర్స్ జట్లకు టాస్ వేసి ప్రారంభించారు.నవీన్ వారియర్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన నవీన్ వారియర్స్ నిర్దిష్ట సూపర్ 6 ఓవర్లకు పరుగులు 60 చేయగా తరువాత బ్యాటింగ్ చేసిన సతీష్ వారియర్స్ జట్టు 48 పరుగులు చేసింది.ఇలా యాస ప్రకాష్ రెడ్డి స్మారక,నావాంద్గి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 టైటిల్ నవీన్ వారియర్స్ గెలుచుకుంది. క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కరుణం మల్హారి రావు,గాండ్ల వీరణ్ణ, ప్రతాప్ రెడ్డి ,కొండారెడ్డి ,పీ. రాజేందర్ రెడ్డి,హెచ్ . రాజేందర్ రెడ్డి,, ఎస్ రవిందర్ రెడ్డి,హెచ్.శ్రీనివాస్ రెడ్డి,హేచ్. మల్లారెడ్డి,యాస చెన్నారెడ్డి, ఎస్. రవిచందర్ రెడ్డి,మహంతయ్య,వార్డు సభ్యులు రామకృష్ణ గౌడ్,నరేష్, మొగులప్ప, అన్వర్, నర్సింహా,రాజు, హన్మంతు, రమేష్, కిష్టప్ప,బాలప్ప,నిర్వాహకులు రామకృష్ణ, మహేష్,యాస బిచ్చిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,భార్గవ్ రెడ్డి, అమీర్, గోవర్ధన్ రెడ్డి, రాఘవేంద్ర, రవిందర్,మైమూద్ తదితరులు పాల్గొన్నారు.



# టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

- వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 17):సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద టిఎస్ యూటిఎఫ్ కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వార్వాల అంజిలయ్యతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, బండవెల్కిచర్ల జిహెచ్ఎం శరత్ కృష్ణ, పుట్టపహాడ్ జిహెచ్ఎం మహేందర్ బహదూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు,జిల్లా కార్యదర్శి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి అజ్మత్,మండల గౌరవ అధ్యక్షుడు రమేష్, కార్యక్రమంలో పాల్గొన్న కుల్కచర్ల సర్పంచ్ అంజిలయ్య,ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వెంకటయ్య,గోపాల్, యువ నాయకులు కుమ్మరి స్వామి,మోత్కూరు వెంకటేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్

**లాటరీ విధానంలో వార్డు రిజర్వేషన్లు ఖరారు : కమిషనర్ పవన్ కుమార్**

**శామిర్ పేట మేజర్ న్యూస్, (జనవరి,17):** మేడ్చల్ జిల్లా పరిధిలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శని వారం వార్డు రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో మహిళా రిజర్వేషన్లను లాటరీ విధానంలో నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ విభాగాల వారీగా రిజర్వేషన్లు ఖరారయ్యాయని కమిషనర్ వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, జనాభా ప్రాతిపదిక ప్రమాణాలు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లో కలిపి మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కేటాయించినట్లు వెల్లడించారు.ఖరారైన చైర్మన్ రిజర్వేషన్ల ప్రకారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్‌కు కేటాయించినట్లు ఈ సందర్భంగా




ప్రకటించారు. రిజర్వేషన్ల తుది జాబితా వెలువడడంతో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి.వార్డుల వారీగా రిజర్వేషన్ల ప్రకారం, ఎస్టీ విభాగంలో లింగాపూర్ తండా/నాగిశెట్టి పల్లి వార్డు నెం.7ను ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. ఎస్సీ విభాగంలో కొల్తూర్ వార్డు నెం.19ను ఎస్సీ జనరల్‌కు, ఉద్దేమర్రి వార్డు నెం.21ను ఎస్సీ మహిళకు, కొల్తూర్ వార్డు నెం.18ను ఎస్సీ మహిళకు, మూడు చింతలపల్లి వార్డు నెం.4ను ఎస్సీ జనరల్‌కు, పొన్నాల వార్డు నెం.11ను ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.బీసీ విభాగంలో అద్రాస్‌పల్లి వార్డు నెం.23ను బీసీ జనరల్‌కు, పొన్నాల వార్డు నెం.12ను బీసీ మహిళకు, మూడు చింతలపల్లి వార్డు నెం.6ను బీసీ జనరల్‌కు, కేశవరం వార్డు నెం.24ను బీసీ మహిళకు, కేశవరం వార్డు నెం.20ను బీసీ జనరల్‌కు, ఉద్దేమర్రి వార్డు నెం.8ను బీసీ మహిళకు కేటాయించారు.జనరల్ విభాగంలో అనంతారం వార్డు నెం.1ను జనరల్ జనరల్‌కు, నారాయణపూర్/పొతారం వార్డు నెం.2ను జనరల్ మహిళకు, లక్ష్మాపూర్ వార్డులు నెం.3, 5ను జనరల్ మహిళలకు, ఉద్దేమర్రి వార్డు నెం.9ను జనరల్ మహిళకు, కేశవపూర్ వార్డు నెం.10ను జనరల్ జనరల్‌కు, జగ్గంగూడ వార్డులు నెం.13, 14ను జనరల్ జనరల్‌కు కేటాయించారు. అలాగే వార్డు నెం.15ను జనరల్ మహిళకు, కొల్తూర్ వార్డులు నెం.16, 17ను జనరల్ మహిళలకు, అద్రాస్‌పల్లి వార్డు నెం.22ను జనరల్ జనరల్‌గా నిర్ణయించారు.ఇదిలా ఉండగా, సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులకు గాను 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22,831 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళలు 11,401 మంది, పురుషులు 11,430 మంది ఉన్నారు. వార్డు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగిందని స్థానికంగా చర్చ సాగుతోంది.



# సురక్షిత ప్రయాణానికి జాగ్రత్తలు తీసుకోవాలి

▶▶ మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ ▶▶ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ▶▶ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 17):


సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ అన్నారు. రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభయాన్ కార్యక్రమంలో భాగంగా ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కందుకూరు మండలం కొత్తగూడ చౌరస్తాలో ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. దేశంలో ఎక్కడ చూసిన ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంటుందని, ప్రతి మూడు నిమిషాలకు ఒకరు మృత్యువాత పడుతున్నారని ప్రయాకులకు తెలిపారు.దీనికి ప్రధానకారణం వాహనాలు అధికవేగం, మద్యం సేవించి నడపడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.మద్యం సేవించి నడపడం వల్ల చట్టపరమైన చర్యలు,శిక్షలు ఉంటాయని ప్రజలు వివరించారు.కారు, మోటార్ సైకిల్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, రాంగ్‌రూట్‌లో వె ల్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్, అధికవేగం,ట్రిపుల్ రైడింగ్ చేయడంతో జరిగే తీవ్రపరిమాణాలను వివరిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఏసీపీ హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే హత్యకు సమానం కాని కుల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఉద్యోగులైతే కోర్టు శిక్షపడిన సందర్భంగా విధుల నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు.సురక్షితంగా రోడ్డు దాటడం,లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించి, విజువల్స్, పోస్టర్లు, ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కందుకూరు సీఐ కె.సీతారాం,ట్రాఫిక్ ఎస్.పాండు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వీబీజీరామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

▶▶ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని పునరుద్ధరించాలి ▶▶ ప్రజలకు ఉపాధి హక్కు, పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలి

▶▶ ఉపాధి హామిపై ఈనెల 20 నుంచి వచ్చేనెల ఫస్ట్ వరకు ఊరూరా అవగాహన ▶▶ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి





రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 17) : వీబీజీరామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శంషాబాద్‌లోని ఓ ఫాంహౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీజేపీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపాధి హక్కు, పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. మహాత్మాగాంధీ జాగీయ గ్రామీణ ఉపాధిహామి చట్టం స్థానంలో తీసుకొచ్చిన వీబీజీరామ్‌జీ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీసుకొచ్చిన ప్రమాదకరమైన విధాన మార్పులను పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. పనిలేని వారికి పనని కల్పించి వలసలను నివారించి ఉన్న ఊరులోనే పనిని కల్పించాలన్న సద్దుద్దేశంతో 2005లో సోనియాగాంధీ చొరవతో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఉపాధి హక్కు పథకం వల్ల గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజులు పని హక్కు ఉండేదని, ఇప్పుడు వీబీజీరామ్‌జీ చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభించే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. గతంలోత ఏగ్రామీణ ప్రాంతంలోనైనా పని కోరే వీలుండేదని, ఇప్పుడు వీబీజీ రామ్ జీ చట్టం కింద ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే పని చేయాల్సి ఉంటుందన్నారు. గతంలో ఏడాది పొడవునా ఉపాధి కల్పించేవారని, ఇప్పుడు వ్యవసాయ సీజన్‌లో 60 రోజులు పనులపై నిషేధం విధించడం జరిగిందన్నారు. గతంలో పనులకు సంబంధించిన వేతనాలు 100 శాతం కేంద్రం నుండే వచ్చేవని, ఇప్పుడు కేంద్ర 60 శాతమే భరితస్తే.. మిగతా 40 శాతం భారం రాష్ట్రంపై పడుతోందని, ఈ నేపథ్యంలో రాష్ట్రాలపై ఆర్థిక భారంతో నిధుల కొరత, నిధుల మంజూరులో జాప్యం జరిగే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. వీబీజీరామ్‌జీ చట్టంతో కలి దుష్పరిణామాలు ఎన్నో ఉన్నట్లు చెప్పారు. వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసేంత వరకు ఉధ్యమం తప్పదని హెచ్చరించారు. ఈ చట్టం వల్ల జరిగే నష్టాల గురించి ఈనెల 20 నుంచి వచ్చే నెలా ఒకటో తేది వరకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

**మోదీ సర్కార్ భరత జాతిని అవమానిస్తుంది**

**రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి**

మోదీ ప్రభుత్వ చర్యలతో పేదల పొట్ట కొట్టడమే కాకుండా మహాత్ముని పేరు మార్చి భరత జాతీని అవమానిస్తుందని మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వీబీజీరామ్‌జి చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఆర్‌ఎస్ఎస్ భావజాలంతో బీజేపీ ప్రభుత్వం మహాత్మునిపై విద్వేషం వెల్లగక్కుతుందని ఆరోపించారు. మతోన్మాదం ప్రతిబించేలా కొత్తచట్టాలకు పేరు పెడుతుందని, ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్దమని తెలిపారు. రేషన్ బియ్యం తీసుకున్న పేదలకు వందకి 90 శాతం అమ్ముకునేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కిలోకి 60 రూపాయలు ఖర్చుపెట్టి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి**

**జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి**

ప్రజలపాధిని దెబ్బతీసే జిరామ్‌జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గుడ్డిలో మెల్లగా, ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్తగా జిరామ్‌జి చట్టాన్ని తీసుకు రావడం దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ఉపాధిని దెబ్బతీయడమేనని విమర్శించారు. చట్టంలో పని హక్కుని తీసి వేయడం, 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయించడం చూస్తుంటే రానున్న రోజుల్లో ఉపాధి హక్కుని రద్దు చేసే ప్రమాదం ఉందని ఆమె తెలిపారు.

**ఉపాధి హామి చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు**

**చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి భీమ్ భరత్–**

ఉపాధిహామీ చట్టానికి తూట్లు పొడిచి కూలీలకు ఉపాధి లేకుండా మోదీ ప్రభుత్వం పన్నాగం పన్నిందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధిహామి చట్టంపై దాడి చేస్తుందని ఆరోపించారు. తక్షణమే ఉపాధిహామి చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేదోళ్ల మట్టి కొట్టాలని చూస్తున్న బీజేపీ సర్కార్‌కు ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. వీబీజీరామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మహాత్మా గాంధీని మరో సారి చంపాలని చూస్తున్నారు**

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి**

మోదీ సర్కార్ మహాత్మా గాంధీని మరో సారి చంపాలని చూస్తుందని జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని పేరు మార్చి పేదలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. ఇప్పటికే నల్ల చట్టం తీసుకొచ్చి రైతులను చంపేసిందన్నారు. కేంద్ర సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేలా ఈనెల 20వ తేదీ నుంచి గడప గడపకు వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు.

**ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**రాష్ట్ర స్పోక్ పర్సన్ గౌరీ సతీష్**

కేంద్ర ప్రభుత్వం వీబీజీరామ్‌జీ చట్టం తీసుకు వచ్చిన కోట్లాది కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని తెలిపారు. ఏడాదిలో వంద రోజులు పని కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. వీబీరామ్‌జీ చట్టాన్ని తీసుకు రావడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. మోదీ మెదలు వంచైనా సరే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ చట్టాన్ని పునరిద్ధరిస్తామని తెలిపారు. రానున్న 20వ తేది నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, నర్కుడ సర్పంచ్ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

## కుటుంబ సభ్యులకు అండగా మందకృష్ణ మాదిగ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17):ఎమ్మార్పీఎస్ పార్టీ కోసం పనిచేసిన నాయకుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అన్నారు. జిహెచ్‌ఎంసి జల్ పల్లికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల నరసింహ, యంజాల యాదగిరి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ శుక్రవారం జల్ పల్లిలో నివాసముంటున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతిచెందిన ఎమ్మార్పీఎస్ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ పార్టీ కోసం పనిచేసిన నాయకుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా



అధ్యక్షులు రావుగళ్ళ బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు రమేష్, ఎస్ కె అఫ్జల్, జి ఆర్ దానయ్య, వై శివకుమార్, వై దేవేందర్, సత్యం, శ్రీనాథ్, వినోద్ కుమార్, జంగయ్య, మహేందర్, ప్రవీణ్, యాదగిరి, దర్శన్, రాకేష్, చిన్న, బి కుమార్, వెంకటేష్, సురేష్, ఆనంద్, మహేష్, కే శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్
- కుల్కచర్ల పోలీసు స్టేషన్ లో సిబ్బందికి వైద్య పరీక్షలు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 17):** నిరంతరం విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన వైద్య చికిత్సలు తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ లో జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాల మేరకు డిఎంహెచ్వో స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందితో పోలీసులు , హోం గార్డ్ సిబ్బందికి రక్త నమూనాలను సేకరించి, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో ఆత్మస్థైర్యం, ఉత్సాహం పెంచడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజిలయ్య, కానిస్టేబుళ్లు రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య,భూపాల్ రెడ్డి, మహిళా కానిస్టేబుళ్లు మహాదేవి, శ్రీలత, మనీషా, హోంగార్డులు మొగులయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి,పిహెచ్ సి ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, స్టాఫ్ నర్సు ఫాతీమా తదితరులు పాల్గొన్నారు.

## మునీరాబాద్ గ్రామ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**డిప్యూటీ కమిషనర్ సుధాంష్ను కలిసిన మాజీ సర్పంచులు**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 17):** గత రెండేళ్లుగా మునీరాబాద్ గ్రామంలో అపరిష్కృతంగా కొనసాగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మునీరాబాద్ గ్రామ మాజీ సర్పంచులు రాగజ్యోతి చిట్టిమిల్ల, గణేష్ చిట్టిమిల్ల లు కోరారు. శనివారం మేడ్చల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సుధాంష్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మునీరాబాద్ గ్రామం పంచాయతీగా ఉన్న సమయంలో మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలోనే ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందిందని తెలిపారు. అయితే, రెండేళ్ల క్రితం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో విలీనమైనప్పటి నుంచి గ్రామం మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల కొరతతో అనేక సమస్యలను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌తో పలు దఫాలుగా చర్చించి సమస్యలు పరిష్కార దశకు వచ్చిన సమయంలోనే మళ్లీ జీహెచ్ఎంసీలో విలీనం కావడంతో పరిస్థితి మళ్లీ మొదటికి చేరిందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ సుధాంష్, వీలైనంత త్వరగా మునీరాబాద్ గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీకి కృతజ్ఞతగా మాజీ సర్పంచులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుండ్రోల నర్సింగరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ మహిళకు

**వికారాబాద్‌లో మొదలైన రాజకీయ ఉత్కంఠ**

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 17):** వికారాబాద్ జిల్లా కేంద్రమైన వికారాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శని వారం వార్డు రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గెజిట్‌టు విడుదల చేశారు. వికారాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 34 వార్డులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ విభాగాల వారీగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, జనాభా ప్రాతిపదిక ప్రమాణాలు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విభాగాల్లో కలిపి మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కేటాయించారు. వికారాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి పదవి ఎస్సీ మహిళలకు కేటాయించారు. రిజర్వేషన్ల తుది జాబితా వెలువడడంతో రాజకీయ పార్టీలు



అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. వార్డుల వారీగా రిజర్వేషన్ల ప్రకారం.. 1వార్డు కొత్తగాడి జనరల్, 2 వార్డు దన్నారం (ఎస్టి), 3వార్డు ఎన్నెపల్లి (బిసి మహిళ), 4వార్డు శివరెడ్డిపేట్ (జనరల్), 5వార్డు కొత్రేపల్లి (జనరల్ మహిళ), 6వార్డు వెంకటాపూర్ తండా (జనరల్ మహిళ), 7వార్డు గుడుపల్లి (జనరల్), 8వార్డు చిట్టెంపల్లి (జనరల్), 9వార్డు బురుగుపల్లి (ఎస్సీ మహిళ), 10వార్డు అనంతగిరిపల్లి (జనరల్), 11వార్డు గెరిగంటిపల్లి (ఎస్టీ మహిళ), 12వార్డు కొత్తగాడి/ కొంపల్లి ఎస్సి, 13వార్డు ఆలంపల్లి (ఎస్సీ మహిళ) 14వార్డు ఆలంపల్లి ( ఎస్సీ మహిళ) 15వార్డు సాకేత్ నగర్ కమలానగర్ (ఎస్సీ ), 16వార్డు గంగారం (బిసి మహిళ) 17వార్డు రాజీవ్ నగర్ (ఎస్సీ), 18వార్డు రిక్షా కాలనీ ( ఎస్సీ), 19 వార్డు రామయ్య గుడా (జనరల్ మహిళ), 20వార్డు గృహ కల్ప (జనరల్ మహిళ), 21వార్డు రామాయగూడ ( ఎస్సీ మహిళ), 22వార్డు ఆలంపల్లి (జనరల్), 23వార్డు ఆలంపల్లి (జనరల్), 24వార్డు సరస్వతి నగర్ ( జనరల్ మహిళ), 25వార్డు సుభాష్ నగర్ ( ఎస్సీ), 26వార్డు మోతిబాగ్ (బిసి) 27వార్డు గంగారం (బిసి) 28వార్డు గాంధీ కాలనీ (బిసి మహిళ) 29 కన్య లాల్బాగ్ (ః బిసి), 30వార్డు ఇంద్రనగర్ గరీబ్ నగర్ ( జనరల్ మహిళ) 31వార్డ్ శివరాం నగర్ (బిసి) 32వార్డు శివరాం నగర్( జనరల్) 33వార్డు బిటిఎస్ (బిసి), 34వార్డు ఎంఐజి (జనరల్ మహిళ) వార్డు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో వికారాబాదత్ మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగిందని స్థానికంగా చర్చ సాగుతోంది.

# పరిగి మున్సిపల్ బీసీ మహిళ రిజర్వేషన్

- మొత్తం 18 వార్డులు
- 50శాతం కోటాలో 9 మహిళలకు కేటాయింపు

**పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 17):** పరిగి మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మున్సిపల్ పరిధిలో మొత్తం 18 వార్డులు ఉండగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కింద సగం సీట్లు అంటే 9 సీట్లను మహిళలకు కేటాయించారు. ఒక ఎస్టీ, రెండు ఎస్సీ, బీసీ 6, జనరల్ మహిళ 5, జనరల్ 4 కేటాయించారు. చైర్మెన్ రిజర్వేషన్ బీసీ మహిళకు కేటాయించారు.

★పరిగి మున్సిపల్ 18 వార్డుల రిజర్వేషన్ వివరాలు:

1. వ వార్డు నస్కల్ – (బీసీ మహిళ).
2. వ వార్డు మల్లెమునగూడ– ( బీసీ జనరల్ )
3. వ వార్డు నజీరాబాద్, న్యామత్ నగర్ – (ఎస్టీ జనరల్)
4. వ వార్డు సయ్యద్ మల్కాపూర్, బాలాజీ నగర్– (జనరల్)
5. వ వార్డు అయ్యప్ప కాలనీ, న్యూ సిద్ధాంతి కాలనీ, అనంత రెడ్డి నగర్ కాలనీ, భవాని నగర్, విద్యానగర్ కాలనీ, మైత్రి కాలనీ, తిరుమల కాలనీ–(జనరల్ మహిళ)
6. వ వార్డు సుల్తాన్ నగర్ ఎర్రగడ్డ పల్లి–(జనరల్)
7. వ వార్డు సుల్తాన్ పూర్, సుల్తాన్పూర్ తండా–(జనరల్ మహిళ).




8. వ వార్డు తుంకల గడ్డ, కృష్ణమ్మ గుడి తాండ, శ్రీనివాస్ నగర్ కాలనీ – (జనరల్ మహిళ).
9. వ వార్డు రుక్కుంపల్లి, నస్కల్ పార్ట్ వన్–(ఎస్సీ మహిళ).
10. వ వార్డు ప్రేమ్ నగర్ కేబిఎస్ కాలనీ, ఓల్డ్ సిద్ధాంతి కాలనీ, పార్ట్ ఆఫ్ గంజి ఏరియా – ( ఎస్సీ జనరల్).
11. వ వార్డు ఎన్టీఆర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, పార్ట్ ఆఫ్ సాయి నగర్ కాలనీ, అప్ టు హైదరాబాద్ రోడ్డు – ( జనరల్ ).
12. వ వార్డు టీచర్స్ కాలనీ వెంకటేశ్వర కాలనీ – ( జనరల్ ).
13. వ వార్డు ఖాన్ కాలనీ, బీసీ కాలనీ, మందుల గల్లి, పార్ట్ ఆఫ్ టీచర్స్ కాలనీ – (బీసీ మహిళ).
14. వ వార్డు విజయనగర్ కాలనీ, బాహర్ పేట్ ఎస్సీ కాలనీ, బోయవాడ– ( బీసీ మహిళ ).
15. వ వార్డు మున్నూరు వాడ, బ్రాహ్మణవాడ, కటికే గల్లి, పార్ట్ ఆఫ్ బోయవాడ– (బీసీ జనరల్).
16. వ వార్డు శాంతినగర్, నాయకోటివాడ, పార్ట్ ఆఫ్ కటిక గల్లి – ( జనరల్ మహిళ).
17. వ వార్డు ఇంద్ర నగర్ కాలనీ, షిరిడీ సాయి నగర్ కాలనీ, పార్ట్ ఆఫ్ గంజి ఏరియా– ( జనరల్ మహిళ )
18. వ వార్డు సయ్యద్ వాడ, మైసమ్మ గడ్డ , బాహర్ పేట్, మార్కెట్ రోడ్డు – ( బీసీ జనరల్).

**ఆశావాహుల ఆశలు గల్లంతు.....**

పరిగి మున్సిపల్ పై ఈసారి ఎలాగైనా పట్టు సాధించుకోవాలి చైర్మన్ అవ్వాలి అనుకున్న కొందరి ఆశలు అడియాశలు అయ్యాయి. జనరల్ వస్తే కొందరు నాయకులు రంగంలోకి దిగి తమ సత్తా చాటుకుని ఎలాగైనా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని ఆశతో ఎదురు చూశారు. మరికొందరు బీసీ నాయకులు కూడా బీసీ రిజర్వేషన్ జనరల్ వస్తే తాము కూడా ఎలాగైనా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకొవాలని ఆశపడ్డారు అందుకు అనుగుణంగా కూడా వ్యూహాలు రచించుకున్నారు. తీర శనివారం ప్రకటించిన రిజర్వేషన్లలో పరిగి మున్సిపల్ బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో ఒక్కసారిగా ఆశపడ్డ వాళ్లందరీ ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. ఎలాగైనా ఇప్పుడు బీసీ మహిళ రావడంతో బీసీ నినాదంతో నాయకులు తమ భార్యలను రంగంలోకి దింపి ఎలాగైనా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని ఆశతో ఆయా పార్టీల అధినాయకత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మరికొన్ని వార్డులలో తమకు అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందనుకున్నావారికి కాకుండా ఇతర రిజర్వేషన్లు రావడంతో కొందరు నాయకులు సైలెంట్ అయిపోతున్నారు.

# వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం రిజర్వేషన్ ఎస్సీ(మహిళ)కు కేటాయింపు

**34 వార్డుల్లో రిజర్వేషన్లు ఇవే**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 17):** వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం రిజర్వేషన్ ఎస్సీ(మహిళ)కు కేటాయించారు. వికారాబాద్ మున్సిపల్‌లో 34 వార్డులుండగా వాటిలో రెండు వార్డులు ఎస్టిలకు, ఎస్సిలకు 7, బిసిలకు 8 వార్డులు రిజర్వ్ కాగా మిగిలిన 17 వార్డులు జనరల్ కేటగిరిలో ఉన్నాయి. మున్సిపలోని 11వ వార్డు ఎస్టి మహిళ, రెండవ వార్డు ఎస్టి జనరల్‌గా రిజర్వేషన్ ఖరారైంది. అదేవిధంగా ఎస్సిలకు సంబంధించిన 7



వార్డులలో ఎస్సి మహిళలకు 9,13,21 వార్డులు, 12,15,17,25వ వార్డులు ఎస్సి జనరల్‌గా రిజర్వేషన్లు ఖరారైంది. బిసిలకు 8 వార్డులు రిజర్వేషన్ కాగా వాటిలో బిసి మహిళలకు 3,16,28,29వ వార్డులు, బిసి జనరల్ గా 26, 27,31,33వ వార్డులు ఖరారయ్యాయి. జనరల్ మహిళలకు 5, 6,14,19,20,24,30,32,34వ వార్డులు ఖరారు కాగా అన్ రిజర్వ్ స్థానాలుగా 1, 4,7,8,10,18,22,23వ వార్డులు ఖరారయ్యాయి.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జన్మదిన వేడుకలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (జవవరి 17):** యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు కొడంగల్‌లో ఆయన నివాసంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (జనవరి 17):** మండలంలోని దేశయపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజు లు నిర్వహించారు. 16 టీంలు పాల్గొనగా ఫైనల్లో విన్నర్ గా మాటూర్ ,రన్నర్ గా చెల్లాపూర్ నిలిచారు. గెలుపొందిన టీం లకు కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కోట్ల హనుమంత్ ముదిరాజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు ఆడటం వల్ల మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడలు యువతకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయన్న,మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, విష్ణు, క్రికెట్ మేనేజ్మెంట్ మధు,రఘు, శీను ,తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 10):** దోమ మండల పరిధిలో ని దిర్సంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పోటీ చేసిన అభ్యర్థులకు మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మైనార్టీ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ మెహబూబ్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సభ్యులను సన్మానించారు. పోటీ చేసిన అభ్యర్థులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాజా, కమిటీ కార్యదర్శులు మహమ్మద్ యూసుఫ్, అబ్దుల్ మన్నాన్, మమ్మద్ సాదిక్, మైనార్టీ నాయకులు అబ్దుల్ నవాబ్, అబ్దుల్ రహూఫ్, రహీం, ఆలియా హై స్కూల్ హెడ్మాస్టర్ మహ్మద్ ఆరిఫ్, మహమ్మద్ ముఖీద్, గఫార్, ముజీబ్, కమిటీ మాజీ అధ్యక్షులు అహ్మద్ పటేల్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖీల్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమే

- రోడ్డు భద్రత నియమాలను తూచ తప్పకుండా పాటించాలి
- జిల్లా ఎస్పీ స్నేహ్ మెహ్రా
- స్కూల్స్,కాలేజ్‌లలో అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 17):** రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమేనని జిల్లా ఎస్పీ స్నేహ్ మెహ్రా తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తూచ తప్పకుండా పాటించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (సురక్షిత ప్రయాణం – క్షేమంగా గమ్యానికి) అవగాహన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఎఖఖి గారి మార్గదర్శకత్వంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, వారిలో ట్రాఫిక్ నిబంధనల పట్ల చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...., ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి పొరపాట్లు ప్రాణంతకమవుతు న్నాయని గుర్తుచేశారు.సురక్షిత ప్రయాణం – క్షేమంగా గమ్యానికి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రోడ్డుపై ప్రయాణించే ప్రతి వ్యక్తి క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు రేపటి పౌరులని, వారు రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామా జిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టాలని కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 17):** దోమ మండల పరిధిలోని గొట్ల చెల్కతాండ గ్రామనికిచెందిన సభవత్ తుల్చ నాయక్ 1,75,000పాత్లావత్ సంతోష్ నాయక్ 1,00,000వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి,గొట్ల చెల్కతాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో స తమయ్యే నిరుపేదలకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయనిధి పెద్ద సహాయం అవుతుంది. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

## కోతుల బెడదతో షార్ట్ సర్క్యూట్



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 17):** దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో షార్క్ సర్క్యూట్ జరిగే నాలుగు కుర్చీలు రెండు ఇన్వర్టర్ లు రెండు టేబుల్‌లు కాలిపోయాయి. పాఠశాల లో కోతులు స్వైర విహారం చేస్తూ కరెంటు తీగలపై డ్యాన్స్ చేస్తూ ఊపుతూ కిందకు దూకుతూ ఉండడంవల్ల తరచుగా షార్క్ సర్క్యూట్ కు ఆస్కారం అవుతున్నాయి. కోతులు వైర్లను ఊపడం వల్ల వైర్లు ఒకదానికొకటి తగిలి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారం కూడా కాలిపోతుంది. సంక్రాంతి సెలవులకు ముందు రోజు కోతులు ఊపడం వలన షార్క్ సర్క్యూట్ జరిగి పాఠశాలలోనీ కంప్యూటర్ ల్యాబ్ లోఅనేక వస్తువులు కాలిపోయాయి. రెండు లక్షల విలువగల మూడు ఐఎఫ్బి పేనల్ బోర్డ్స్ (ఐ ఎఫ్ బి ) పనిచేయడం లేదు. వీటికి సంబంధించిన ఇన్వర్టర్లు కూడా కాలిపోయాయి. ల్యాబ్ లో ఉన్న థర్మకోలు అంటూకో ని కంప్యూటర్లకు కూడా పెద్ద ప్రమాదం తప్పిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ తెలియజేశారు. దయచేసి అధికారులు కోతుల బెడదను నివారించాలని వారు తెలియజేశారు.

## మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను అపహాస్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 17):** రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే ఒక్క లక్ష్యంతో ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను గాలికొదిలి ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎరుదాటగానే తెడ్డు తిరగేసినట్లుగా, మున్సిపాలిటీల్లో వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారును పూర్తిగా రాజకీయ స్వార్థానికి అనుగుణంగా, అస్తవ్యస్తంగా చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనమని ఆయన అన్నారు.మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీల్లో జనాభా లెక్కలు, సామాజిక సమీకరణలను పక్కనపెట్టి, కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలకు లాభం చేకూర్చే విధంగా తప్పుడు లెక్కలతో రిజర్వేషన్లను ఖరారు చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు.ఈ అంశంపై బీజేపీ వద్ద ఉన్న స్పష్టమైన ఆధారాలు, నిజమైన లెక్కలతో న్యాయస్థానాలను ఆశ్రయించి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలపై పోరాటం చేస్తామని, ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమాన్ని ఆపబోమని ఏనుగు సుదర్శన్ రెడ్డి తేల్చిచెప్పారు.ప్రజల హక్కుల పరిరక్షణే బీజేపీ ప్రధాన లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను బట్టబయలు చేస్తూ ఈ అంశాన్ని ప్రజా ఉద్యమంగా మార్చుతామని ఆయన హెచ్చరించారు.

# చించల్‌పేట్ గ్రామంలో జరిగిన ఘర్షనకు తనకు ఎలాంటి సంబంధం లేదు

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 17):** చించల్‌పేట్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం జరిగిన ఘర్షనలో తమకు ఎలాంటి సంబందం లేదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శనివారం వికారాబాద్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చించల్ పేట్ గ్రామంలో సర్పంచ్ గా గెలిచిన వ్యక్తి, ఓడిన వ్యక్తి ఇద్దరు తమ శిష్యులే అని అన్నారు.



చిన్న గొడవను పెద్దగా చేసి దాన్ని రాందాంతం చేశారని తెలిపారు. గతంలో తన నుంచి అన్ని రకాలుగా బాగుపడ్డవారే ఇప్పుడు బురద జల్లుతున్నారని తెలిపారు. గ్రామంలో జరిగిన ఘర్షణకు నాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కొంతమంది నా ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇందులో తమ పార్టీ వారే నా పై స్పీకర్ కు పిర్యాదు చేయించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. అదేవిధంగా మీడియా పట్ల తమకు ఎనలేని గౌరవం ఉందని వాస్తవాలతో కూడిన వార్తలు ప్రచురించాలని కోరారు.